పురపాలక సంఘు కార్యాలయము ::

జిల్లా ::

ఫైల్ నెం.

తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వు నెం. G. O. Rt. No. 761 తేదీ. 28-10-2016.

<<>>

మున్సిపాలిటీలయందు విద్యుత్ ఆదాచేయుటకు మరియు విద్యుత్ బిల్లులు తగ్గించుట కొరకు ప్రస్తుతమున్న వీధిదీపాల స్థానే అధిక విద్యుత్ ను ఆదాచేసే 'ఎల్ ఇ డి ' (Light Emiting Diode) విద్యుత్ దీపాలను అమర్చుటకు మున్సిపాలిటీలకు అనుమతి ఇవ్వడం జరిగింది. ఈ 'ఎల్ ఇ డి ' విద్యుత్ దీపాలను మెస్సర్స్ ఎనర్జీ ఎఫిసియన్సీ సర్వీసెస్ లిమిటెడ్, న్యూఢిల్లీ భారత ప్రభుత్వ రంగ సంస్థ వారి ద్వారా అమలు చేయుటకు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. దీనికి అయ్యే మొత్తం ఖర్చును మెస్సర్స్ ఎనర్జీ ఎఫిసియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (EESL) భరిస్తుంది. మున్సిపాలిటీకి దీనికి సంబంధించి ఏ విధమైన ఖర్చు ఉండదు. దీనివల్ల మున్సిపాలిటీలకు విద్యుత్ ఆదాతోపాటు ప్రస్తుతం చెల్లిస్తున్న బిల్లులలో కూడా సగం వరకు తగ్గుతుందని తెలియజేస్తున్నారు. ఈ ఆదా అయిన బిల్లునే నెలవారీగా మెస్సర్స్ ఎనర్జీ ఎఫిసియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (EESL) కు చెల్లించవలసి ఉంటుంది. దీనికి సంబంధించి మోడల్ అగ్రిమెంట్ (Model Agreement) ను కూడా ప్రభుత్వ ఉత్తర్వుతోపాటు జత చేయడం జరిగింది.

డైరెక్టర్ పురపాలక పరిపాలన శాఖ హైదరాబాద్ వారు ఇట్టి 'ఎల్ ఇ డి ' విద్యుత్ దీపాలను అమర్చుటకు ఈ క్రింది చర్యలను గైకొనవలసిందిగా మున్సిపాలిటీలకు విజ్ఞప్తి చేసియున్నారు.

మున్సిపాలిటీ ముఖ్యంగా ఈ క్రింది పనులు చేయవలసి ఉంటుంది.

1). విద్యుత్ మీటర్లను అమర్చుట.

2). స్విచ్ బాక్స్ లను మరియు MCB లను సరిచేసుకొనుట.

3). భూగర్భ కేబుల్ వ్యవస్థను ఆధునీకరించుకొనుట.

4). పురపాలక సంఘము పరిధిలో త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా ఉండేటట్టు చర్యలు తీసుకోవడం.

కావున మన మున్సిపాలిటీలో విద్యుత్ ఆదాచేయుటకు మరియు విద్యుత్ బిల్లులు తగ్గించుట కొరకు మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి అన్ని వీధిదీపాల స్థానే 'ఎల్ ఇ డి ' విద్యుత్ వీధి దీపములను అమర్చుట కొరకు మెస్సర్స్ ఎనర్జీ ఎఫిసియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (EESL) కు అనుమతి ఇవ్వడానికి మరియు దానికి సంబంధించి పైన డైరెక్టరుగారు పురపాలక పరిపాలనశాఖ సూచించిన పనులను చేపట్టుట కొరకు కౌన్సిల్ ఆమోదం కొరకు సమర్పించడం జరిగింది.